తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ ఆదివారం 17-03-2024 పేజీల్-12

## దానంపై అనర్హత వేటు పిటిషన్!!

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలని పిటిషన్ సమర్పించేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. అందుకోసమని.. స్పీకర్ ను కలిసేందుకు అపాయింట్ మెంట్ కోరారు. దీంతో స్పీకర్ సాయంత్రం 6 గంటలకు అపాయింట్మెంట్ ఇచ్చారు. దీంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ ఇంటికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్ కలిసి వెళ్లారు.అయితే సాయంత్రం 6 గంటలకు అపాయింట్మెంట్ ఇచ్చినప్పటికీ..

మిగతా 2లో..



## ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు..

**రేవంత్ రెడ్డి నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకో.**

**మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్**

సీఎం రేవంత్ రెడ్డి నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని, ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని, ఖబర్దార్ అంటూ మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వ్యాపారస్తులను బ్లాక్ మెయిల్ చేసి చేస్తున్న వసూళ్ళ చిట్టా రికార్డ్ అవుతుందన్నారు. ఈమధ్య కాలంలో నడమంత్రపు సిరిలాగా ముఖ్యమంత్రి పదవి వచ్చిన రేవంత్ నెలరోజుల్లోనే రెండు నాల్కల ధోరణితో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మోడీ మా పెద్దన్న, ఆయన ఆశీర్వాదం ఉంటేనే

మిగతా 3లో..

# ఒక్కో పోస్టుకు 715 మంది..!



## గ్రూప్-1 కు రికార్డు స్థాయిలో అప్లికేషన్లు!

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. దరఖాస్తు చేసుకునేందుకు తొలుత ఈ నెల 14 వరకు అవకాశం ఇచ్చిన టీఎస్ పీఎస్సీ.. ఆ తర్వాత మరో రెండు రోజులు.. శనివారం సాయంత్రం 5 గంటల వరకు గడువు పొడిగించింది. ఈ పోస్టులు ఎక్కువగా ఉండటంతో నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. శనివారం సాయంత్రంతో దరఖాస్తు గడువు ముగిసింది. దీంతో మొత్తం 4.03 లక్షల దరఖాస్తులు వచ్చాయని టీఎస్పీఎస్సీ తెలిపింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 503 గ్రూప్-1 ఉ ద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే.. ఒకసారి పేపర్ లీకేజీ కారణంగా పరీక్ష నిర్వహించే సమయంలో బయోమెట్రిక్ తీసుకోకపోగా, హైకోర్టు తీర్పుతో మరోసారి పరీక్షను రద్దు చేశారు. ఫలితంగా ఎన్నికల అనంతరం

మిగతా 3లో..

# గుండెపోటు పెరుగుతోంది

## మారుతోన్న జీవన విధానం



**రోజురోజుకీ పెరుగుతోన్న గుండెపోటు సమస్య**

**కరోనా తర్వాత హృద్రోగుల సంఖ్య పైపైకి..**

**గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మరీ ముఖ్యంగా కరోనా తర్వాత హృద్రోగుల సంఖ్య ఎక్కువవుతోంది. పట్టుమని పాతికేళ్లు కూడా నిండకుండానే గుండెపోటు కారణంగా మరణిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది.**

మారుతోన్న జీవన విధానం, తీసుకుంటున్న ఆహారంలో మార్పుల కారణంగా ఈ సమస్యబారిన పడుతోన్న వారి సంఖ్య పెరుగుతోంది. అయితే నిపుణుల అంచనా ప్రకారం గుండె పోటు ఎక్కువగా

మిగతా 3లో..

## రాష్ట్రంలోని కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

రాష్ట్రంలోని 37 కార్పొరేషన్లకు ప్రభుత్వం చైర్మన్లను నియమించింది. కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ఈ నెల 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు సమాచారం. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి గతేడాది నవంబర్ 30న పోలింగ్ జరిగింది. ఈ పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేసిన ఆ పార్టీ నేతలకు కార్పొరేషన్ చైర్ పర్సన్ పదవులు కట్టబెట్టారు. మరికొందరికి పదవులు దక్కనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ నాయకులు తమ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌ల పదవులకు రాజీనామా చేశారు. ఈ కార్పొరేషన్లలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వారిని నియమించింది.

మిగతా 3లో..

## చెప్పేవి శ్రీరంగ నీతులు.. చేసేవి చెండాలమైన పనులు

**పార్టీలు మారితే రాళ్లతో కొట్టాలన్న రేవంత్..**

**ఇప్పుడు తన పార్టీలోనే జాయిన్ చేసుకుంటున్నాడు**

**సీఎం రేవంత్ రెడ్డిపై దాసోజు తీవ్ర స్థాయిలో ఆగ్రహం**

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. చెప్పేవి శ్రీరంగ నీతులు.. చేసేవి చెండాలమైన పనులు అనే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని దుయ్యబట్టారు. పార్టీలు మారితే రాళ్లతో కొట్టాలన్న రేవంత్.. ఇప్పుడు తన పార్టీలోనే జాయిన్ చేసుకుంటున్నాడని విమర్శించారు. గతంలో చట్టబద్ధంగా పార్టీ

మిగతా 3లో..



దానంపై అనర్హత వేటు

# పిటిషన్!!

మొదటిపేజీ తరువాయి..

రాత్రి ఎనిమిదిన్నర వరకు కూడా తమను కలవలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చెప్పారు. స్పీకర్ అపాయింట్‌మెంట్ ఇచ్చి తమను కలవక పోవడం బాధాకరమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఒత్తిడితోనే స్పీకర్ తమను కలవలేదని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. అయితే.. రేపు మరోసారి స్పీకర్ ను కలిసి దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలని పిటిషన్ సమర్పించేందుకు ప్రయత్నిస్తామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెప్పారు.ఇదిలా ఉంటే.. ఈరోజు ఉదయం ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపదాస్ మున్సి సమక్షంలో కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. కాగా.. దానం నాగేందర్‌కు కాంగ్రెస్ సికింద్రాబాద్ ఎంపీ టికెట్ ఖరారు చేసింది. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దానం.. ఉమ్మడి ఏపీలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. గత ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పోటీ చేసినప్పటికీ ఆయన రాజకీయ గురువు పీజేఆర్ తనయ బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు. అయితే దానం కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండటంతో.. ఓడిపోయిన చోటే వెతుక్కోవాలని, మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# గేట్లు ఓపెన్ చేశా..

మేయిన్ పేజీ తరువాయి

చేరుతారని భావించడం లేదని అన్నారు. కేసీఆర్ తో చేరితే సమాధానం చెప్పుకోవాల్సింది ఆయనే అన్నారు. కాసిం రిజీవి పాత్ర ప్రభాకర్ రావు పోషించారని తెలిపారు. రైతు భరోసా పై ఆందోలన వద్దన్నారు. గుట్టలు.. రియల్ ఎస్టేట్ భూములకు ఇవ్వమన్నారు. కాళేశ్వరం పై.. నిపుణులు సలహా మేరకు చర్యలు ఉంటాయన్నారు. మేము 80 వేల పుస్తకాలు చదవలేదన్నారు. పదవి పోవడమే వాళ్లకు పెద్ద శిక్ష అన్నారు. అమర వీరుల స్థూపం దగ్గర రాళ్లతో కొట్టే సూచన ఏదైనా సూచన చేస్తారా..? అని ప్రశ్నించారు. అధికారుల మీద కక్ష సాధింపు చర్యలు ఉండవన్నారు. అధికారులు తప్పులు చేస్తే.. వాటిపై విచారణ ఉంటదన్నారు. అధికారుల అందరిపై కేసులు పెట్టి.. ఇబ్బంది పెట్టమన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రియల్ ఎస్టేట్ ఊపందుకుంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఒడిదుడుకులు ఉంటాయన్నారు. ఆ వ్యాపారం చేసే వాళ్లకు తెలుసన్నారు. కొందరినే ప్రోత్సాహకాలు ఉండవన్నారు. గత సర్కార్ లో .. కొందరూ టి.పాస్, బి.పాస్ లో కనీసం దరకస్తూ చేసుకోలేదన్నారు. ఆదాయం పెంచుతాం.. పేదలకు పంచుతామన్నారు. ఇదే మా ప్రభుత్వం విధానమన్నారు. గేట్లు ఓపెన్ చేశా.. ఒక్కటి ఇవాళ చేశా అన్నారు. అవతల ఖాళీ అయితే.. అటో మేటిక్ గా క్లోస్ అవుతోందని క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం పనికి.. పార్టీ పనికి లింక్ పెట్టొద్దని హెచ్చారించారు. అన్ని పార్టీల నాయకులు వస్తారు.. ఎంఐఎం వాళ్ళు అధికారిక కార్యక్రమాలకి వచ్చారని తెలిపారు. రిటైర్డ్ అధికారుల జాబితా తెచ్చినం..అవసరం లేని వాళ్ళను తొలగిస్తున్నామన్నారు. వచ్చే మూడు నెలల్లో స్పీడ్ చేస్తాం.. సాధించింది గొప్ప విషయమన్నారు. భవిష్యత్తు ఎంటన్నది ఊహించ లేమని తెలిపారు. కేసీఆర్ గంజాయి మొక్కలు నాటారు.. వాటిని పీకి పడేస్తా.. అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేషన్ లకు ముందు డబ్బులు ఇవ్వండి.. తర్వాత జీరో బిల్లు అవ్వండి అని మాకు నోటీసు ఇచ్చారని గుర్తు చేశారు.ఇంటి పేరు తన్నీరు ఉన్నంత మాత్రాన నువెం పన్నీరు కాదంటూ హరీష్ రావుకు చురకలంటించారు. నువ్వు కూడా ఎక్కువ రోజులు ఆ సీటులో ఉండవు అంటూ హెచ్చరించారు. అన్ని గంజాయి మొక్కలు పీకి పడేస్తా అన్నారు. ఫార్మ్ హౌస్ లో ఉండి ఆదేశాలు జారీ చేస్తే అమలు చేస్తున్నాడని మండిపడ్డారు. అన్నిటినీ సెట్ చేస్తా అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల అంతా గ్రేటర్ పరిధిలోకి.. మాకు ప్రపంచం తోనే పోటీ అన్నారు రేవంత్ రెడ్డి. లక్ష కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టారు.. బిల్లులు మీ తాత కడతాడా? అని ప్రశ్నించారు. అప్పులు మేము చెప్తే.. ఆస్తులు వాళ్ళు చెప్పారని అన్నారు. మరి బకాయిలు ఎవడు కట్టాలి.. అవెందుకు చెప్పరు? అని ప్రశ్నించారు. ఏడాది లో 70 వేల కోట్లు అప్పులకే చెల్లించాలని క్లారిటీ ఇచ్చారు. 60 వేల కోట్లు జీతాలు..పెన్షన్లు ..సర్కారు నడవడానికి అవుతుందన్నారు. 11 వేళా కోట్లు ఒకటో తేదీ అవసరమని చెప్పారు. కేంద్రం.. గవర్నర్ తో మంచి విధానంతో ఉంటున్నామని, ప్రజలకు ఉపయోగ పడేదే మా విధానం అన్నారు. కారు షెడ్డుకు పోయింది.. కేసీఆర్ ఇంటికి పోయిండంటూ వ్యంగాస్త్రం వేశారు. సామాజిక న్యాయం కి వేదిక కాంగ్రెస్ అన్నారు. గత కేబినెట్ ని మా కేబినెట్ చూడండి అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాథమిక ఆలోచన మా సామాజిక న్యాయం, సలహాదారు.. విప్.. లలో కూడా సామాజిక సమతుల్యం పాటిస్తున్నామని తెలిపారు. మా నిర్ణయాల్లో లోపం లేదని అన్నారు. వందల కోట్లు కాదు.. వేళా కోట్ల అవినీతి చేశారు బీఆర్ఎస్ వాళ్ళు.. విచారణకు ఆదేశాలు ఇచ్చామని క్లారిటీ ఇచ్చారు. రాజ్యాంగ బద్దంగా విచారణ చేస్తారన్నారు. పారదర్శక విచారణ ఉంటదని చెప్పారు. అమ్మగారు లేరు.. బతుకమ్మ ఎవరు ఆడతారు అనుకోకండి.. బంతి పూలతో.. బతుకమ్మ ఉండేది.. అమ్మగారూ ప్లాస్టిక్ పూలతో ఆడారు.. వచ్చే బతుకమ్మలో.. ప్లాస్టిక్ పూలు ఉండకపోవచ్చని అన్నారు. కొందరు బీఆర్ఎస్ వాళ్ళు.. కరెంట్ బంధు చేయించే పనిలో ఉన్నరు.. అక్కడక్కడ పిచ్చోళ్ళ ఉంటారన్నారు. అలా కరెంట్ కట్ చేస్తున్న వాళ్ళ ఉద్యోగాలు తీసేశాం.. కొంత సెట్ అయ్యిందన్నారు. అక్కడక్కడ ఇంకా గంజాయి మొక్కలు ఉన్నాయి.. విద్యుత్ శాఖలో ఉన్నారు.. సెటిల్ చేస్తాం వాళ్ళను కూడా అంటూ రేవంత్ క్లారిటీ ఇచ్చారు. ధరణి పై ఫోరెన్సిక్ ఆడిటింగ్ చేస్తామని తెలిపారు. ధరణి రాకముందు భూములు ఎవరివి.. తర్వాత ఏం జరిగింది అనేది బయటకు తీస్తామన్నారు. మేము చేరికల గురించి ఆలోచన చెయ్యలేదు, కానీ బీఆర్ఎస్- బీజేపీ వాళ్ళు మా సర్కార్ ని కులుస్తాం అంటున్నారని క్లారిటీ ఇచ్చారు. కడియం.. డాక్టర్ లక్ష్మణ్ లాంటి వాళ్ళు కూడా అంటున్నారని తెలిపారు. వాళ్ళు పడగొడితే.. చూస్తూ ఊరుకుంటామా? అని మండిపడ్డారు. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన కేటీఆర్, హరీశ్‌రావు

మేయిన్ పేజీ తరువాయి..

కురిపించింది. ఆప్ కు ఇచ్చిన వంద కోట్ల ముడుపులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ఎవరెవరు డబ్బు సమకూర్చారని ఆధారాలు చూపించి ఈడీ ప్రశ్నించింది. కొన్నింటికి సమాధానాలు ఇచ్చి మరికొన్నింటిపై మౌనం వహించింది కవిత. ఢిల్లీ కొత్త లిక్కర్ పాలసీ ద్వారా సంపాదించిన 192 కోట్ల మాటేంటని ప్రశ్నించింది ఈడీ. కవిత కొనుగోలు చేసిన ఆస్తి పత్రాలు చూపించి ప్రశ్నించింది. ఇంకా ఎక్కడెక్కడ డబ్బులు ఇన్వెస్ట్ చేశారని ఈడీ కవితను ప్రశ్నించింది.విచారణ తర్వాత కవితను ఆమె భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బావ హరీశ్ రావు కలిశారు. కవిత యోగ, క్షేమాలను వీరు కనుక్కున్నారు. ఈ కేసులో న్యాయపోరాటం చేద్దామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా న్యాయవాది మోహిత్ రావు కూడా కవితను కలిశారు. ఇదిలా ఉంటే.. రేపు సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత భర్త కంటెంప్ట్ అఫిడవిట్ దాఖలు చేయనున్నారు. ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ అఫిడవిట్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది.ఢిల్లీ మద్యం పాలసీ మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను శుక్రవారం సాయంత్రం ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. శనివారం ఉదయం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఆమెను హాజరుపరిచారు. ప్రత్యేక న్యాయమూర్తి ఎంకే నాగ్ పాల్ ఎదుట కవిత తరపు న్యాయవాదులు, ఈడీ తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. వాదనల అనంతరం ఈనెల 23వరకు ఈడీ కస్టడీ విధించారు. మరోవైపు.. ఈడీ కస్టడీలో ఉన్న సమయంలో ప్రతీరోజూ సాయంత్రం 6గంటల నుంచి 7గంటల వరకు కుటుంబ సభ్యులు, న్యాయవాదులను కలుసుకునే వెసులుబాటును కవితకు న్యాయస్థానం కల్పించింది. ఓవైపు ఎంక్వయిరీ ఫ్రేమ్‌లో ఎమ్మెల్సీ కవిత .. మరోవైపు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు నోటీసులు.. రాజకీయ ప్రకంపనలు రేపిన లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ మరింతగా పిడిబిగించేస్తోంది. హైదరాబాద్‌లో కవితను అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించడం.. కవితను ఈడీ కస్టడీకి అనుమతిస్తూ సీబీఐ కోర్టు ఆదేశించడం చకచకా జరిగాయి. ఇక విచారణలో భాగంగా తొలిరోజు ఢిల్లీ ఈడీ సెంట్రల్ ఆఫీసులో కవితను ప్రశ్నించారు. మరోవైపు సుప్రీంలో పిటిషన్ పెండింగ్‌లో ఉండగా ఈడీ అరెస్ట్ చేయడాన్ని ఛాలెంజ్ చేస్తూ ఆమె భర్త సోమవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయబోతున్నారు. ఢిల్లీ ఈడీ సెంట్రల్ ఆఫీసులో కవితను ప్రశ్నించారు ఈడీ అధికారులు. నిబంధనల ప్రకారం సాయంత్రం 5 గంటల వరకు విచారణ కొనసాగింది. ఈడీ జాయింట్ డైరెక్టర్ భాను ప్రియ మీనా ఆధ్వర్యంలో రెండు బృందాలుగా కవితను ప్రశ్నించారు ఈడీ అధికారులు. పిళ్ళై, బుచ్చి బాబు, అభిషేక్, మాగుంట రాఘవ.. మాగుంట శ్రీనివాసులు , శరత్ చంద్ర స్టేట్‌మెంట్‌ల ఆధారంగా కవితను ప్రశ్నించినట్టు సమాచారం. మరోవైపు హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లిన కవిత భర్త అనిల్, కేటీఆర్, హరీష్‌రావు న్యాయవాదులతో సంప్రదింపులు జరిపారు. ఇప్పటికే కవిత దాఖలు చేసిన సుప్రీంకోర్టు విచారణలో ఉంది. ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే ఈడీ అధికారులు ..కవితను అరెస్ట్ చేయడం నిబంధనలను విరుద్ధమని కేటీఆర్ ఇప్పటికే ఆరోపించారు. ఇదే విషయంపై ఢిల్లీలో న్యాయవాదులతో సంప్రదింపులు జరిపారు. కవిత అరెస్ట్‌ను సవాల్ చేస్తూ ఆమె భర్త అనిల్ సోమవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయబోతున్నారు. కవిత తరుపున సీనియర్ లాయర్లు కపిల్ సిబాల్, రోహిత్గీ వాదనలు విన్పిస్తారని సమాచారం.తొలి రోజు ఈడీ విచారణ ముగిసింది. ఎంక్వయిరీ తరువాత కవితను కలవడానికి కుటుంబసభ్యులకు అనుమతినిచ్చారు . భర్త అనిల్, కేటీఆర్, హరీష్ రావు ఈడీ సెంట్రల్ ఆఫీసులో కవితను కలిసి మాట్లాడారు. ఇక రెండో రోజు సోమవారం రెండు కీలక అంశాలు.. కవిత అరెస్ట్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ .. రెండోది విజయ్‌నాయర్, పిళ్లై.. కవిత ముగ్గుర్ని కలిపి ఎంక్వయిరీ చేసే అవకాశం . కవితతో మాట్లాడేందుకు అతికొద్ది మందికే మాత్రమే ఈడీ పర్మిషన్ ఇచ్చింది. కుటుంబసభ్యులతో పాటు కవిత న్యాయవాదులు మోహిత్ రావు, వజీ షఫీలకు మాత్రమే అనుమతి ఇచ్చారు ఈడీ అధికారులు..



## పది సంవత్సారాలు కేసీఆర్ చేతిలో తెలంగాణ బంది

మేయిన్ పేజీ తరువాయి..

ప్రచారం తర్వాత ఇటీవల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ముఖ్యనేతలు ఆయన్ను బుజ్జగించారు. అధినేత కేసీఆర్ దగ్గరకు తీసుకెళ్లి సముదాయించినా ఫలితం లేకపోయింది. అరూరి రమేశ్ భాజపా తరపున వరంగల్ అభ్యర్థిగా బరిలో ఉండే అవకాశముంది.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు చేయడం కోసం ప్రజలు అనేక త్యాగాలు చేశారు.. అనేక బలి దానాలు త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ మొదటి పది సంవత్సారాలు కేసీఆర్ చేతిలో బంది అయ్యిందని ఆరోపించారు. అరాచకాలకు తెలంగాణ సమాజం ఏ రకంగా ఇబ్బంది పడిందో అందరికీ తెలుసు.. ధర్నా చౌక్ లో ధర్నా చేయడానికి కూడా అవకాశం లేకుండా చేశారని దుయ్యబట్టారు. తెలంగాణ కోసం గజ్జె కట్టిన వారే కేసీఆర్ ను వ్యతిరేఖించారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలన పూర్తి చేసుకుందని కిషన్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్



పార్టీ జాతీయ నేతలు వచ్చి గ్యారెంటీలు ప్రకటించారు.. కానీ ఆ గ్యారెంటీలకు గ్యారెంటీ లేకుండా పోయిందని విమర్శించారు. మహిళలకు 2500 రూపాయిలు ఇస్తామని ప్రకటించారు..రాష్ట్రంలో ఎంత మంది మహిళలు ఉన్నారో ప్రభుత్వం దగ్గర రికార్డ్ ఉందని తెలిపారు. కానీ అది అమలు చేయడానికి మీన మేశాలు లెక్కబెడుతుందని విమర్శించారు. రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇస్తామని చెప్పి ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. పేద వారికి ఇళ్లు ఇస్తా అన్నారు.. మరి ఎలా ఇస్తారో విధి విధానాలు చెప్పడం లేదని తెలిపారు.నిరుద్యోగ యువత రాష్ట్ర సాధనకు పని చేశారని అన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని గద్దె దించడానికి కూడా నిరుద్యోగుల పాత్ర పెద్దది.. ఆ నిరుద్యోగులకు కూడా కాంగ్రెస్ ఈ వంద రోజుల పాలనలో వెన్ను పోటు పొడిచిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. అమ్మాయిలకు స్కూటీలు ఇస్తా అన్నారు.. వంద రోజుల్లో రెండో విడత గొర్రెల పంపిణీ అన్నారు.. 2 వేల పెన్షన్ 4 నాలుగు వేలు చేస్తా అన్నారు.. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పడగానే రేషన్ కార్డులు ఇస్తా అన్నారని తెలిపారు. రేషన్ పై బియ్యం ఉచితంగా ఇచ్చేది కూడా కేంద్ర ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఇలా గ్యారెంటీలు చెప్పారు కానీ అమలు చేయలేదని మండిపడ్డారు. అందుకే బీజేపీ తెలంగాణను ప్రశ్నిస్తుందని చెప్పారు. ఎవరైతే ప్రజలు ఈ గ్యారెంటీల్లో మోసపోయారో.. వారందరినీ కలుస్తామని తెలిపారు. తెలంగాణా ప్రజల తరుపున బీజేపీ నిలబడి ప్రశ్నిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో భాజపాకు సంబంధం లేదని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. భారాస నేత, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ భాజపాలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత పీఏలు, బినామీలు అప్రూవర్‌గా మారి మద్యం కుంభకోణం కేసులో వివరాలు ఇస్తున్నారని చెప్పారు. "అవినీతిపరులు ఎవరైనా వదిలే ప్రసక్తే లేదు. కోర్టు తీర్పునకు కట్టుబడి ఉంటామని కవిత చెప్పాలి. బినామీలతో మద్యం వ్యాపారాలు మీరు చేసి మాపై విమర్శలా? ఈడీ స్వతంత్ర సంస్థ.. దానికి అధికారాలు ఉంటాయి. హైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీపై గెలుస్తాం. కాంగ్రెస్ హామీలు ఫ్లెక్సీల వరకే అమలవుతున్నాయి." అని కిషన్‌రెడ్డి అన్నారు.

# సేవకు నిలువెత్తు నిదర్శనం లయన్స్ క్లబ్

– ఘనంగా రీజియన్ 1 సమావేశం





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 17 (ప్రజా జ్యోతి):** ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని వట్టం రవి కన్వెన్షన్ హాల్ లో రీజియన్ చైర్ పర్సన్ రమేష్ రావు అధ్యక్షతన లయన్స్ క్లబ్ రీజియన్ 1 సమావేశం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ మక్తల్ భీమా అధ్యక్షులు అంబాదాస్ రావు, ప్రోగ్రాం చైర్మన్ బి.కొండయ్య,డిస్ట్రిక్ట్ గవర్నర్ హరి నారాయణ భట్టడ్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లు కోటేశ్వరరావు, మహేంద్ర కుమార్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రీజియన్ 1 పరిధిలోని 17 లయన్స్ క్లబ్ లు బ్యానర్ ప్రెజెంటేషన్ చేపట్టారు. అనంతరం సుకన్య శేఖర్ జాతీయ పతాక వందనం చేపట్టగా ఆడెం శీను దేశ ఘనత చదివి వినిపించారు. రీజియన్ చైర్ పర్సన్ గురించి సాయి జ్యోతి వెంకటయ్య చదివి వినిపించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూజా కార్యక్రమం చిన్నారి ప్రతీక భరతనాట్యం ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు, హైజీన్ కిట్స్ పంపిణీ చేశారు. ఆ తర్వాత అన్ని క్లబ్ లో నుంచి మహిళా సభ్యులను రీజియన్ చైర్ పర్సన్ రమేష్ రావు శాలువాతో పాటు జ్ఞాపికలు అందించి సత్కరించారు. లయన్ సభ్యురాలు అరుణ టీచర్ మహిళా దినోత్సవం సందర్భంగా చక్కటి గీతాన్ని ఆలపించారు. ఆ తర్వాత రీజియన్ చైర్ పర్సన్ రమేష్ రావు మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అని, రీజియన్ 1 పరిధిలోని 17 క్లబ్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. హంగర్ బ్లడ్ డొనేషన్ డయాబెటిక్ ఇతర కార్యక్రమాలు ఎన్నో చేశారని తెలిపారు. ఇతర లైన్స్ పెద్దలు, ప్రధాన వక్త రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ పరిధిలోని లయన్స్ సభ్యులు చేస్తున్న సేవ అత్యున్నతమైనదని కొనియాడారు. ప్రతి ఒక్కరూ త్యాగ గుణం అనవరచుకోవాలని, త్యాగం చేసినప్పుడే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఆ తర్వాత రీజన్ వన్ పరిధిలో అత్యుత్తమ సేవలందించిన క్లబ్ సభ్యులకు అవార్డులను అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్లు, వివిధ క్లబ్ ల అధ్యక్షులు, లయన్స్ క్లబ్ మక్తల్ బీమా అధ్యక్షుడు అంబాదాస్, సెక్రటరీ వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్, అనుగొండ శ్రీనివాస్, చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, నరేందర్, గవినోళ్ల జైపాల్ రెడ్డి, సూగురు జైపాల్ రెడ్డి, సత్య ఆంజనేయులు, నాగరాజ్, సత్యనారాయణ, రామచంద్రప్ప, సిద్దలింగప్ప,సాయి జ్యోతి వెంకటయ్య, పాపిరెడ్డి, శరణప్ప, వట్టం రతన్ కుమార్ గుప్తా, కిరణ్ , రాకేశ్ , మామిళ్ల పృథ్వీరాజ్, రవికుమార్ గౌడ్, అరుణ టీచర్, సుజాత టీచర్, జయశ్రీ టీచర్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ 100 రోజుల పరిపాలన దిగ్విజయంగా పూర్తి

– కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఘనంగా సన్మానం



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 17 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టి 100 రోజుల పరిపాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ.రవికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నేటి వరకు 100 రోజుల పాటు మన శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రాష్ట్ర ముఖ్యమంత్రితో మొదలుకొని మంత్రులు వివిధ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు కలుస్తూ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తూ నేడు వందరోజులపాటు మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో సంక్షేమ కార్యక్రమాలలో నడిపించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 11 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు%డ% డ్రైనేజీలు నిర్మించుకోవడం జరిగిందని, గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల ముంపు గ్రామాలకు రావాల్సిన నిధులను తీసుకురావడంలో తన పాత్ర ఎనలేనిది సంగంబండ గ్రామ నిర్వాసితులకు 12 కోట్ల నిధులు వారి అకౌంట్లో జమ చేయడంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రధాన పాత్ర పోషించడం జరిగిందని, అంతేకాకుండా పెండింగ్ లో ఉన్న ఉజ్జల్లి గ్రామ భూనిర్వశితులకు 13 కోట్ల, కొత్త గార్లపల్లి భూనిర్వాసితులకు 1కోటి 19 లక్షల రూపాయల బకాయిలు త్వరలో వారి అకౌంట్లో పడేటట్లు అధికారులతో మాట్లాడి సమస్యను కొలిక్కి తీసుకురావడం, అంతేకాకుండా ఆర్ఆర్ సెంటర్ గ్రామాలైన అనుగొండ,అంకెన్ పల్లి,గడ్డంపల్లి, భూత్పూర్, దాదనపల్లి గ్రామ నిర్వాసితులకు వారికి రావలసిన బెనిఫిట్స్ వెంటనే వచ్చేటట్టుగా ఉపముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్కతో మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో మాట్లాడడం జరిగిందని,మరి ముఖ్యంగా విద్యా వ్యవస్థను మెరుగుపరిచే క్రమంలో నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థులు విద్యలో రాణించే విధంగా డిగ్రీ కాలేజీ ఏర్పాటులో కీలక పాత్ర వహించడం జరిగిందన్నారు. అంతకన్నా ముఖ్యమైనవి మక్తల్ నియోజకవర్గ ప్రజలు గర్వించదగ్గ విషయం కొడంగల్ –నారాయణపేట ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో మాట్లాడి మక్తల్ – కొడంగల్ – నారాయణపేట ఎత్తిపోతుల పథకంగా పేరును మార్పు చేయడంలో తన పాత్ర ఎనలేనిది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్,విగ్నేశ్వర్ రెడ్డి,వాసు,నూరుద్దీన్, ఫయాజ్ ,కల్లూరి గోవర్ధన్, సత్యారం రవికుమార్ , బోయ వెంకటేష్, గుంతలి రవికుమార్, మిస్కిన్ నాగరాజ్, నారాయణ, పెద్దింటి మల్లేష్, గుడెబల్లూరు నాగరాజ్ ,సూర్య కుమార్, బోయ నరసింహా, పీర్ పాషా, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్ర్రాల వద్ద 144 సెక్షన్ అమలు

– జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి17:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపు అనగా తేదీ 18.03.2024 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో 10 వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ ను అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. పరీక్షలు రాయడానికి హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా సమాధానాలు రాయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు మరియు విద్యార్థులు పోలీస్ వారి సూచనలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల చుట్టూ 144 సెక్షన్ అమలులో ఉ ంటుంది.పరీక్షా కేంద్రాల దగ్గర అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయబడతాయి.ముందుగానే వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది.పరీక్ష రాయడానికి హాజరయ్యే విద్యార్థులు మాత్రమే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరిగుతుంది. గేటు మూసివేసిన తర్వాత ఎవ్వరినీ లోపలికి అనుమతించరు. విద్యార్థులకు,ఇన్విజిలేటర్స్ మరియు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్స్ నకు కూడా ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవు.పరీక్షా కేంద్రంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే దగ్గరలోని పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.

## ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి: ఎస్సై రామ్ లాల్

– ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి: మద్దూర్ ఎసై



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి** నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన దంగాన్పూర్,నాగిరెడ్డిపల్లి,ఖాజీపూర్ గ్రామాలలో ఎస్సై రామ్ లాల్ గారి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు ఈరోజు సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. పార్లమెంట్ ఎలక్షన్స్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ కార్యకర్త శివ



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 17 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం వర్కూర్ గ్రామంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త శివ నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా తన వంతు సహాయంగా పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అందరూ మంచిగా పరీక్షలు రాసి మన వర్కూర్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని మాకు తన వంతు సహాయంగా ప్యాడ్లు పెన్నులు అందజేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు



**నంగునూరు ప్రజాజ్యోతి :** నంగునూరు మండలం అక్కేనపల్లీ గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేశారు రాజగోపాల్ పేట పోలీసులు. ఆదివారం సాయంత్రం గ్రామ వాగు నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమాచారం మేరకు రాజగోపాల్ పెట్ ఏఎస్ఐ శ్రీనివాస్ అక్కనపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ ను సీజ్ చేసి ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు రాజగోపాల్ పేట ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## నేటి నుంచి శ్రీ సిద్ధ లింగేశ్వరస్వామి జాతర ఉత్సవాలు ప్రారంభం





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 17 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం నేరడగం గ్రామంలోని శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్తి మఠంలో మహా తపస్సులైన శ్రీ సిద్ధలింగేశ్వర స్వామి వారి జాతర మహోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధ లింగమహాస్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ సిద్ధలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు తేదీ 18-3-2024 సోమవారం నుండి 27-3-2024 వరకు అత్యంత వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం 7:00 గంటల నుండి 9:30 వరకు మఠంలో అధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం జరుగును. మరియు 27-3-2024 సాయంత్రం ప్రభుత్వం, 28న సాయంత్రం 6 గంటలకు శ్రీ సిద్ధలింగ స్వాములవారి మహారథోత్సవం, 29న స్వామివారి నామకరణం మహోత్సవం జరుగును. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

## దాహార్తి తీర్చడానికి చలి వేంద్రాలు దోహదం: నందికంటి శ్రీధర్





**మౌలాలి, మార్చి 17,(ప్రజాజ్యోతి):** వేసవి కాలంలో బాటసారుల దాహార్తి తీర్చడానికి చలి వేంద్రాలు దోహద పడతా యని తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు నందికంటి శ్రీధర్ అన్నారు. ఆదివారం 'సర్వ ప్రాణ సమితి' ఆధ్వర్యంలో మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసి న చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ను నిర్వాహకులు, శాలు వతో ఘనంగా సన్మానిం చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నందికం టి శ్రీధర్ మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవ అన్నారు. రోజు రోజుకు ఎండలు విపరీతంగా పెరు గుతున్న ఈ తరుణంలో ఎండ బారిన రాకపోకలు సాగించే ప్రయాణికులకు చల్లని మంచి నీరు అందిం చడం ద్వారా వారికి ఎంతో ఉపశమనం లభి స్తుందన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా 'సర్వ ప్రాణ సమితి' ఆధ్వర్యం లో ప్రతి వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ, చల్లటి నీటిని అందిస్తుండటం ఎంతైనా అభినందనీయమని నిర్వాహకుల సేవా నిరతిని ఆయన కొని యాడారు. వీరిని స్ఫూర్తి గా తీసుకుని ఈ వేసవి కాలంలో విరివిగా చలి వేంద్రాలు ఏర్పాటు చేయా లని ఆయన పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూర్య ప్రకా ష్, వంశీముదిరాజ్, వేణు,విజయ్, రెబ్బ వాసు, దేవా, మహేష్, రేవంత్, సాయి, సర్వ ప్రాణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## 19 న యుఎస్ఏ, కెనడా అడ్మిషన్ డే

### - యూని ఎక్స్ పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్

**ఖైరతాబాద్: మార్చ్ 17 (ప్రజా జ్యోతి)** యు ఎస్ ఏ, కెనడా దేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థిని విద్యార్థుల కోసం యూని ఎక్స్ పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 19న సోమాజిగూడ లోని సంస్థ కార్యాలయంలో యు ఎస్ ఏ అడ్మిషన్ డే ను నిర్వహిస్తున్నట్లు సంస్థ ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... యు ఎస్ ఏ, కెనడా, చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది ఒక సువర్ణ అవకాశం అని అన్నారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ లో పాల్గొనే విద్యార్థులు, తల్లిదండ్రులు వీసా రిక్రూట్మెంట్స్, అడ్మిషన్ రిక్రూట్మెంట్స్, స్కాలర్షిప్ ఆప్షన్స్, లాంగర్ స్టే బ్యాక్ ఆప్షన్స్, ట్రావెల్ అప్డేట్స్ ప్రవేశానికి హామీ తదితర అంశాలపై నేరుగా యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9912328645 నెంబర్ ను సంప్రదించవలసిందిగా కోరారు.




# అకాల వర్షానికి కూలిన ఇల్లు



**రాయపోల్ మార్చి 18 (ప్రజా జ్యోతి):** రాయపోల్ మండలం సయ్యద్ నగర్ గ్రామంలో శనివారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి నిరుపేద కుటుంబానికి చెందిన సయ్యద్ యాకుబ్ బీ రేకుల ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన యాకుబ్ బీ పొట్టకూటికోసం కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటుంది. ఆమె భర్త సయ్యద్ ఆలీ పది సంవత్సరాల క్రితం సౌదీ అరేబియాకు వలస వెళ్లి మృతి చెందడం జరిగింది. అప్పటి నుంచి వారి ముగ్గురు పిల్లలను సాదుకుంటూ కూలి పని చేసుకుంటూ బతుకుతున్నారు. గ్రామంలో నివాసం ఉండటానికి ఉన్న చిన్నపాటి రేకుల ఇల్లు కూడా అకాల వర్షానికి కూలిపోవడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆ కుటుంబానికి భరోసాగా నిలవాలని గ్రామ-స్తులు కోరుతున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

### - ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్



**రాయపోల్ మార్చి 18 (ప్రజాజ్యోతి):** పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం మార్చి 18 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థిని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని మీరు సంవత్సరం మొత్తం కష్టపడి చదివిన సబ్జెక్టులు ఇష్టంతో పరీక్షలలో రాసి అందరు మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. అలాగే పదవ తరగతి మీ బంగారు భవిష్యత్తుకి ఇదిపునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు,గ్రామానికి మీరు చదివిన పాఠశాలకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

### - ముస్లిం సోదరులతో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం



**రాయపోల్ /దౌల్తాబాద్ మార్చి 18 (ప్రజాజ్యోతి):** రంజాన్ పవిత్ర మాసం లో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి దౌల్తాబాద్ మండలంలోని దోమ్మాట లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ 30 రోజులపాటు ముస్లిం లు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసామన్నారు. రాబోయే రంజాన్ పండగని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు,మండల కో ఆప్షన్ సభ్యులు హైమద్,పడాల మల్లేశం,ఆంజనేయులు గౌడ్,రాజు,కాశీం,ఇమ్రాన్, గొల్ల రమేశ్,నాయకులతోపాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### పరిగిలో నూతన హాస్పిటల్‌నూ

## ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, మార్చి 17: (ప్రజా జ్యోతి)** పరిగి లో నూతనంగా ఏర్పడిన చిన్నారి హాస్పిటల్ ను మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యం.డి డాక్టర్ చంద్ర కాంత్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. అదేవిధంగా వైద్య పరంగా ప్రజలకు సేవ చేసే దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎయంసి మాజీ చైర్మన్ సురేందర్, కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడు వృత్తి

- గీత వృత్తిని నమ్ముకుని జీవనం - గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి
- తక్షణ సాయం కింద 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- గీత పారిశ్రామిక సహకార సంఘం (సొసైటీ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్



**హుస్నాబాద్, మార్చి 17 (ప్రజా జ్యోతి ):** కల్లుగీత వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గీత పారిశ్రామిక సహకార సంఘం (సొసైటీ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన పాలకుర్తి వెంకన్న గీత కార్మికుడు ఆదివారం రోజువారీగా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు గుది జారి కింద పడటంవల్ల కడుపులో బలంగా తగలడం స్పృహ కోల్పోవడంతో వెంటనే ఆటో ద్వారా తిరుమలగిరి హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడని తెలిపారు. నిత్యం జీవనోపాయం గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తూన్న కుటుంబానికి వెంటనే ప్రభుత్వము తక్షణ సహాయము 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం (సొసైటీ) ఉపాధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ లు పెరుమాండ్ల నర్సాగౌడ్, పచ్చిమట్ల రాజయ్య గౌడ్, పూదరి సత్యం గౌడ్, తాళ్లపల్లి మల్లేశం గౌడ్, ఇల్లందుల తిరుపతి గౌడ్, బొడిగె వెంకటేష్ గౌడ్, పచ్చిమట్ల రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం పవిత్ర మాసం

- అల్లా కృప ప్రతి సోదరునిపై ఉండాలి
- కాంగ్రెస్ హయాంలో మైనార్టీలకు పెద్దపీట
- జిల్లా కోఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా



**యాలాల్ మార్చ్ 17 ప్రజా జ్యోతి** రంజాన్ పవిత్ర మాసం లో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని జిల్లా కోఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా పేర్కొన్నారు. ఆదివారం రాత్రి యాలాల మండల కేంద్రంలోని మజీద్ లో ముస్లిం సోదరులకు ఉపవాస విరమణ విందు ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ 30 రోజులపాటు ముస్లిం లు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే రంజాన్ పండుగను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీడవేసిందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ హయాంలో అనేక సంక్షేమ పథకాలు మైనార్టీలకు అందనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు స్థానిక ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆల్ దిబెస్ట్

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎం రోహిత్ మహారాజ్



**బషీరాబాద్ మార్చి 17 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో నేటి నుంచి పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎం రోహిత్ మహారాజ్ ఆల్ ది బెస్ట్ అని ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు భయపడకుండా ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి గురువుల ,తల్లిదండ్రుల, గ్రామం పేరు మరియు వికారాబాద్ జిల్లాలోని బషీరాబాద్ మండలానికి మంచి పేరు తీసుకొని రావాలని పేర్కొన్నారు.

# జాతీయ లోక్ ఆదాలతో 18 కేసులు ఇరువర్గాల రాజీ ఎస్ఐ రమేష్

**బషీరాబాద్ మార్చి17 ప్రజా జ్యోతి** బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎన్నో సంవత్సరాల నుండి కొన్ని కేసులు రాజీ పడలేక కోర్టుల చుట్టూ తిరుగి న కేసులు పరిష్కారం కాలేదు , అటువంటి కేసులను పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ లో తాండూర్ జ్యుడీషియన్ మొదటి తరగతి కోర్టు నందు శనివారం రోజు బషీరాబాద్ ఎస్సై రమేష్, పోలీసుల సహకారంతో 18 కేసులను ఇరువర్గాల రాజీ పడి పరిష్కరించుకోవడం అయినదని మరియు ఇంకా ఎవరివైనా కేసులు ఉంటే జాతీయలోక్ అదాలతో పరిష్కరించుకోవాలని ఎస్సై తెలిపారు.

# కానిస్టేబుల్ కృష్ణ కుటుంబానికి పోలీస్ డిపార్ట్మెంట్ అండగా ఉంటుంది

- జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 17(ప్రజా జ్యోతి):** ఆక్సిడెంట్ లో చనిపోయిన ఎఆర్ కాన్స్టేబుల్ కృష్ణ కుమార్ పార్థివా దేహాన్ని ఆదివారం జిల్లా ఎస్పీ గవర్నమెంట్ హాస్పిటల్ నందు సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున కానిస్టేబుల్ కృష్ణ కుటుంబానికి ఎప్పటికి అండగా ఉంటాం అని భరోసా కల్పించి, పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.



# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎంపిటిసిలు

- కోడిచెర్ల,నర్సప్పగూడ ఎంపిటిసిలు రవీందర్ రెడ్డి, కళమ్మ,
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో చేరికలు



**కొత్తూరు మార్చి 17 (ప్రజా జ్యోతి)** షాద్ నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి వలసలు పెరిగాయి. తాజాగా నియోజక వర్గంలోని కొత్తూరు మండలం కొడిచర్ల గ్రామ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, నర్సప్పగూడ ఎంపీటీసీ కలమ్మ, ఆమె తనయుడు యాదగిరి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే శంకర్ ఆహ్వానించారు. పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ మన్న జీవన్ రెడ్డి గెలుపు కోసం తరలివస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందడం ఖాయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. పార్టీపై ఎంతో నమ్మకంతో వస్తున్న వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు.

# సొసైటీ చైర్మన్ సాయికుమార్‌ను సన్మానించి కాంగ్రెస్ నాయకులు



**నందిగామ, మార్చి 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను షాద్నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ సొసైటీ చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ కాంగ్రెస్ నాయకులు గంగమోని సత్తయ్య, తుమ్మల గోపాల్, మంకాల శ్రీశైలం, బుగ్గ శ్రావణ్, అంబడి అంజి యాదవ్, బుడ్డ నరసింహా, రాజశేఖర్, అంజనాద్రి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు సతీష్ నాయర్ గురుస్వామి కుటుంబానికి రూపాయలు ఐదు లక్షల విరాళం అందజేత

**నందిగామ, మార్చి 17 (ప్రజాజ్యోతి):** కీర్తిశేషులు శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి కుటుంబ సభ్యులకు ఆదివారం నందిగామ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఐదు(5) లక్షల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను సన్మానించిన మాజీ సర్పంచ్..!



**నందిగామ, మార్చి 17 (ప్రజాజ్యోతి):** షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆదివారం కొత్తూరు మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు ఎమ్మెల్యేనుశాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన చించోడ్ అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మార్చి 17 (ప్రజాజ్యోతి):-** రాజాపూర్ మండలంలోని నర్సింగ్ తండా గ్రామ పంచాయతీలోని ఇబ్రహీంపల్లి గ్రామంలోని భోగపు వెంకటమ్మ(65) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన %దీ=ా% పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉప సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి మొగిలి మహిపాల్, వార్డ్ మెంబర్ లక్ష్మయ్య, గ్రామ కో ఆప్షన్ మెంబెర్ గిరి, యువసేన నాయకులు జంగయ్య, చెన్నయ్య, రామక్రిష్ణ, యాదయ్య, గ్రామ పెద్దలు కొమ్ము చెన్నయ్య, రాములు, నర్సిములు, %దీ=ా%నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ



**చేవెళ్ల మార్చి 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ న్యాయవాది ఉపేందర్ రెడ్డి తన జన్మదిన సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో తన తోటి న్యాయ వాదులతో కలిసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపేందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని న్యాయవాద వృత్తిలో ప్రజలకు మరింత సేవ చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామకృష్ణ, మల్లేష్ యాదవ్, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోడీ సర్కార్

– మహబూబ్నగర్ పార్లమెంట్ కో–కన్వీనర్ అమడపురం నరసింహ గౌడ్



**కొత్తూరు మార్చి 17 (ప్రజా జ్యోతి)** ఇటీవలే నాగర్ కర్నూల్ లో జరిగిన విజయ సంకల్ప సభలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసే అవకాశం దక్కినందుకు నా పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్నాను అని మహబూబ్నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ అమడపురం నరసింహ గౌడ్ తెలిపారు. ఇంతకుముందు కూడా బేగంపేట విమానాశ్రయంలో కలిసే అవకాశం దక్కిందనీ రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడీ 400 సీట్లు పైకి గెలిచి చరిత్ర సృష్టించుతున్నారని పేర్కొన్నారు. కాబట్టి నరేంద్ర మోడీకి అందరు కూడా సపోర్ట్ చేసి గెలిపించాలని మీ అందరికీ మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నానని కోరారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

– వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,మార్చ్17(ప్రజాజ్యోతి):** సిరి లింగంపల్లి నియోజకవర్గంలోని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో మౌళికవసతుల ఇప్పటికే 90శాతం పనులు పూర్తి చేసాం,ఎన్నికలు పూర్తయిన వెంటనే పెండింగ్ పనులు పూర్తి చేస్తాం.హాఫీజ్ పెట్ డివిజన్ రామకృష్ణ నగర్ కాలనీలో ప్రజలతో కాలనీ అభివృద్ధిపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,ముఖ్యంగా హాఫీజ్ పెట్/మాదాపూర్ డివిజన్ పరిధిలో ఇప్పటికే 90శాతం పనులు పూర్తి చేసాం అని,ఎన్నికలు పూర్తయిన వెంటనే పెండింగ్ పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఈరోజు హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ నందు కాలనీ వాసులు ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సురేందర్, వీరభద్ర రావు, వెంకటయ్య, ప్రభాకర్ రావు, బాలక్రిష్ణ, వంశీకృష్ణ,రంగారావు, కుమార్, సుబ్రహ్మణ్యం, సాయి–ంయాదవ్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర రెడ్డి, కృష్ణ, సత్యనారాయణ, విజయ్, శ్రీనివాస్, అమరెందర్ రెడ్డి, అజయ్, శశిధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రావు, మల్లికార్జున్, రామకృష్ణ, మహేందర్, మురళి, వాసు, మహిళలు శిరీష, పార్వతి, లక్ష్మీ, రాధిక, వరలక్ష్మి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారు

– కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్





**కూకట్ పల్లి, మార్చి 17 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే వారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజినగర్ లో నివాసముంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాదు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ బాలాజినగర్ వాసులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజపాలనకు ఆకార్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారికీ స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ అన్నారు. ఉమా, ప్రమీల, గీతా, దివ్య, శ్వేత, పావని, ధనలక్ష్మి, అనిత, సునీత, సుధా, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అర్జున్ రెడ్డి, వినయ్, విక్కీ తదితరులు., ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పుష్ప రెడ్డి, సేరి సతీష్ రెడ్డి, లక్ష్మయ్య, రేష్మ, నాగమణి, శివ చౌదరి లు పార్టీలో చేరారు.

**అల్లాపూర్లో**

అల్లాపూర్ డివిజన్ పరిధిలో గల సర్దార్ నగర్ లోని వందమంది మైనారిటీ నాయకులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సర్దార్ నగర్ లోని మైనారిటీ నాయకులకు కూకట్ పల్లి కాంగ్రేస్ పార్టీ తరుపున స్వాగతం పలుకుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలొ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు మొయి–ంనుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, విటల్ రెడ్డి, సీనియర్ నాయకులు సేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్, అధ్యక్షురాలు రేష్మ, బర్కత్ అలీ, జమీర్ భాయ్, ఇస్మాయిల్, అబ్దుల్లా, నజీర్, వహీద్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ విజయ కనక దుర్గ దేవాలయం వార్షకోత్సవవేడుకలు

– అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్పల్లి, మార్చి 17 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజక వర్గం లోని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు 6ఫేజ్ లోని శ్రీ శ్రీ శ్రీ విజయ కనక దుర్గ దేవాలయం వార్షకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓ వరం

– శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**కూకట్పల్లి, మార్చి 17 (ప్రజా జ్యోతి) :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరమని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ మరియమ్మ నగర్ నివాసముండే ఎస్.నర్సింహ చారి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్(ఎల్ ఓ సి) మంజూరి పత్రాలను డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, బాష్పక యాదగిరి ఇతర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి అందించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి





**మొయినాబాద్, మార్చి 17 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో రంజిత్ రెడ్డి పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రంజిత్‌రెడ్డి చేవెళ్ల నుంచి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ రంజిత్ రెడ్డికి ఎంపీ టికెట్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఆదివారం నాడు రంజిత్‌రెడ్డిని స్థానిక విలేకరులు కలిసి మాట్లాడగా తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని స్పష్టం చేసారు. కానీ చేవెళ్ల ఎంపీ టికెట్ తనకు ఇచ్చే విషయంలో మాత్రం ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ నుంచి సమాచారం ఏది లేదని తెలిపారు. రంజిత్ రెడ్డి అనుచరులు మాత్రం పార్టీ నుంచి ఎంపీ టికెట్ పైన హామీ వచ్చిందని ధీమాగా చెబుతున్నారు. కాగా రంజిత్ రెడ్డి పార్టీ మారడం పట్ల బిఆర్ఎస్ శ్రేణులు షాకయ్యారు.

## ఎన్నికల కోడ్ నేపథ్యంలో విస్తృత స్థాయి వాహనాల తనిఖీలు

- చేవెళ్లలో తనిఖీలు నిర్వహించిన ఆర్డి ఓ ఎమ్మార్వో
- ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు
- చేవెళ్ల ఆర్డీవో సాయిరాం



**చేవెళ్ల మార్చి 17(ప్రజా జ్యోతి):** రాష్ట్రమంతా ఎన్నికల కోడ్ రావడంతో పోలీసులు అంత అప్రమత్తమయ్యారు. చేవెళ్ల మండలం చిట్టెం పల్లి గేటు వద్ద ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఆదివారం చేవెళ్ల ఆర్డి ఓ సాయిరాం ఎమ్మార్వో కృష్ణయ్య వాహనాలలో తనిఖీలు నిర్వహించారు. వాహనాలలో ఎలాంటి వస్తువులు గాని నగదు గాని లభించలేదన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలని పాటించాలన్నారు. వాహనాలలో నగదు మద్యం తరలింపు విషయంలో వాటికి సంబంధించిన పత్రాలు ఉండాలని లేనియెడల వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేస్తామని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చైర్మన్‌గా నియమితులైన చల్ల నరసింహారెడ్డికి అభినందనల వెల్లువ

- శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



**యాచారం, మార్చి 17 (ప్రజాజ్యోతి):** ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పని చేసిన నాయకులకు గుర్తింపునిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డిని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ప్రభుత్వం నియమించిన సందర్భంగా నాయకుల అభినందనలు వెల్లువెత్తాయి. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ ఇతర నాయకులు నరసింహారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మరింత అభ్యున్నతిని సాధించేలా కష్టపడి పని చేసే వారిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడం పట్ల అధిష్టాన పెద్దలందరికలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని సుధాకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు జిల్లా, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

## మెట్ల మీద నుంచి పడి కూలి మృత్యువాత

**యాచారం, మార్చి 17 (ప్రజాజ్యోతి):** రోజు కూలి పనులు నిర్వహిస్తున్న ఓ కూలి.. కూలి పని కోసం వెళ్లి ప్రమాదవశాత్తు మృత్యువాత పడ్డాడు. ఆదివారం సీఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల మేరకు మాల్ గ్రామానికి చెందిన ఇందూరి శేఖర్ (58) కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ఖండే శ్రీను నూతన గృహ నిర్మాణం చేపడుతుండగా రోజు మాదిరిగా ఈనెల 16న శేఖర్ కూలి పని కోసం వెళ్ళాడు. ఈ క్రమంలో శేఖర్ నిర్మాణంలో ఉన్న ఇంటికి నీళ్లు పట్టడం పూర్తవ్వగా సాయంత్రం ఇంటి పైనుంచి మెట్ల ద్వారా కిందికి దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో అక్కడే ఉన్న ఇనుప చువ్వ చాతిలో గుచ్చుకోగా తీవ్ర రక్తస్రావంతో శేఖర్ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## దేశ ఆర్థిక పరిస్థితులు

## మెరుగు పడేందుకు సహజ వనరులు ప్రధాన పాత్ర పోషిస్తాయి

- గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి





**హైదరాబాద్, మార్చి 17 (ప్రజా జ్యోతి) :** సహజ వనరుల సంరక్షణ లక్ష్యంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ అనుబంధ సంస్థలు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ వనరులైన గాలి, నీరు, వాతావరణము కలుషితం కాకుండా స్వచ్ఛతగా మనం మనకు పశుపక్షాదులకు భవిష్యత్ తరాలకు అందించ గలిగినట్లయితేనే నిజమైన ప్రగతి పథంలో మనం పయనించినట్టు అవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో మనిషి అవసరాల దృష్ట్యా అవసరానికి మించి అత్యాశతో ప్రకృతిని నాశనం చేస్తున్న మనం భవిష్యత్ తరాలకు ఏం మిగిలించ గలుగుతున్నామనేది స్వీయ ప్రశ్నగా స్వీకరించి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఉదాహరణకు మానవ అవసరాల దృష్ట్యా పశు పక్ష్యాదులు జంతు జీవ రాశులకు నివాస యోగ్యమైన అడవులను నరికివేసి విషాన్ని చిమ్మే పరిశ్రమలు నివాస స్థలాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పచ్చని అడవులు అన్యాకాంత మవుతున్నాయని, ఆ సమీపంలో గలగల పారే సెలయేరులు కలుషితమై కాలకూట వీసాలుగా మారుతున్నాయన్నారు. వన్యప్రాణులు పశుపక్షాదులు ఆ నీటిని స్వీకరించ లేకపోతున్నాయని, మనిషి తన అత్యాధునిక పరిజ్ఞానంతో నీటిలోని చెడు అనుకొని అనేక మినరల్స్ లవణాలను క్యాలరీలను తొలగించి కేవలం దప్పికను తీర్చుకునే ఒక పదార్థంగా ఒక ద్రవంగా మాత్రమే స్వీకరిస్తున్నాడన్నాడని అన్నారు. అలాంటి వాటిని స్వీకరించటం వల్ల ఎముకల యొక్క పటుత్వము తగ్గటం చర్మ సౌందర్యం నశించటం ఒకరకంగా చెప్పాలంటే ఆయుర్ ప్రమాణాలు ఆర్థిక అర్ధాయుష్షుగా మారిపోయిందని, అందుకోసం ఇకనైనా మనం గాలి కాలుష్యాన్ని శబ్ద కాలుష్యాన్ని నీటి కాలుష్యాన్ని నియంత్రించుకోకపోతే మరికొద్ది రోజుల్లోనే కరోనా లాంటి విపత్తుల్లో రోజుకో కొత్త రకం వ్యాధులు వైరస్ లు పుట్టుకొచ్చే అవకాశం లేక పోలేదన్నారు. ముఖ్యంగా నీరు భూగర్భ 9జలం తగ్గిపోతుందని, కారణాలు ఏమైనాప్పటికీ వాటిని సహజ వనరుగా లభిస్తున్న నీటిని మన వంతు కర్తవ్యం సంరక్షించుకోకపోవడం నిర్లక్ష్యం చేయటం వహిస్తే తప్పనిసరి మూల్యాన్ని మనమే అనుభవించక తప్పదని గాంధీ సంస్థల చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు బంగారు నిధులు కోట్లాది ఆస్తులు కూడబెట్టి ఇచ్చిన వారిని స్వచ్ఛమైన గాలి నీరు వాతావరణాన్ని అందించ లేకపోతే వారి జీవన శైలి ప్రశ్నార్థకం అవుతుందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని గాంధీ సంస్థలు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో జల సంరక్షణపై జలమండలి వారి సౌజన్యంతో నగర వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాల విద్యార్థులకు జల సంరక్షణపై ప్రతిభ పాటవ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. చలమండలి నిర్మించిన రైన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్క్ ని విద్యార్థులు ఎక్స్పోజర్ విసిడల్లో ఏర్పాటు చేయడ జరిగిందన్నారు. జలమండలి భూగర్భ జల విభాగం సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ పర్యవేక్షణ లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్క్ నగరంలోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్-51లో అత్యంత శాస్త్రీయబద్ధంగా రైన్ వాటర్ ని ఏవిధంగా సద్వినియోగ పరచుకోవచ్చో అట్టినీటిని భూగర్భంలోకి పంపించి భూగర్భ జలాల పెంపు పంపు కోసం అవలంబించిన పద్ధతుల గురించి వివరించడం జరిగిందన్నారు. మాట్లాడే చెట్టు చోటా భీమ్ వాటర్ డ్రాప్ వీడియో గేమ్ పిల్లలని ఎంతో ఆకర్షింప చేస్తాయన్నారు. అదే విధంగా నక్షత్రవనం వంటివి ఎంతో చక్కగా ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా జల ప్రాధాన్యతపై కవులు కళాకారులచే కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించి వారిని సత్కరించుకోవడం జరిగిందన్నారు. ఇంకుడు గుంతలు నిర్మించి వాటి యొక్క నిర్మాణం గురించి నిర్వహణ గురించి స్వచ్ఛంద కార్యకర్తల చేత అవగాహన కార్యక్రమాలు విస్తృత స్థాయిలో నిర్వహించడం జరిగిందన్నారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం నీటి శుద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. పక్షులకు జల సౌకర్యం ఆవాసాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గో సంరక్షణ కోసం పశుగ్రాస సేకరణ ఉత్పత్తి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జల సంరక్షణ కోసం అవగాహన ర్యాలీలు ప్రదర్శనలు సదస్సులో నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గాంధీ సంస్థల అనుబంధ సంస్థలు అయినా మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వినోబా నగర్ డెవలప్మెంట్ సొసైటీ అండాలమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ లా సౌజన్యంతో సమన్వయంతో ఆయా అంశాలకు సంబంధించి అనేక కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సహజ వనరులు సమృద్ధిగా ఉన్న టాప్ టెన్ దేశాలు ఒకటి రష్యా రెండు యునైటెడ్ స్టేట్స్ 3 చైనా 4 భారత్ 5 యునైటెడ్ కింగ్డమ్ 6 దక్షిణ కొరియా 7 పాకిస్తాన్ 8 జపాన్ 9 ఫ్రెండ్స్ 10 ఇటలీ దేశాలు ఉన్నాయన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని సాధించి భారత్ మొదటి స్థానం రావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. అందుకోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నీటి దినోత్సవం 1992 నుండి జరుపుకోవడం జరుగుతుందన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఆరవ అంశంగా నీటిని చేర్చడం జరిగిందన్నారు. ప్రకృతిని రక్షిస్తే అది అనంత కోటి ప్రాణులను సంరక్షిస్తుందని, అందుచేత ఈనెల 22న జరిగే ప్రపంచ నీటి దినోత్సవం వేడుకలను రాష్ట్రంలోని గాంధీ సంస్థల అన్ని విభాగాలు రాష్ట్ర వ్యాప్తంగా జల సంరక్షణ కోసం ప్రతిజ్ఞపుని కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జల సంరక్షణకై సహజ వనరుల సంరక్షణకై తమ వంతు కృషినందిస్తామని ప్రతిజ్ఞ పునాలన్నారు. భవిష్యత్తు తరాలకు మనం భరోసా కల్పించాలంటే నిధులు నిర్మాణాలే కాకుండా వాతావరణం పాడి పంటలు కల్తీ లేని ఆహార పదార్థాలు కల్మషం లేని మనసులో నిర్మలమైన ఆకాశం ప్రశాంతమైన వాతావరణం ఆహ్లాదకరమైన ప్రకృతి అవసరమన్నారు. అందుకోసం అందరం కృషి చేయాలన్నారు. తమ సంస్థలతో కలిసి పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల అన్నింటికీ శుభాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ సంస్థలు అనుబంధ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలల సహకారం కోసం వివిధ కార్యక్రమాలలో తమతో కలిసి పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. అదేవిధంగా ప్రచార కార్యదర్శిగా రాష్ట్ర స్థాయిలో సేవలు అందిస్తున్న కే.సుభాష్ చంద్ర, స్వచ్ఛంద సంస్థల విభాగం రాష్ట్ర కన్వీనర్ గా సేవలందిస్తున్న టి.సురేందర్ ల సమన్వయ సహకారం తో మరిన్ని కార్యక్రమాలు విజయవంతం చేయగలమని తెలియజేశారు. ఇంకుడు గుంతల నిర్మాణం, నిర్వహణ కోసం కావలసిన సాంకేతిక సలహాలు సూచనలు కొరకు జలమండలి సహాయ సంచాలకులు భూగర్భ జిల్లా విభాగం ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ ఫోన్ : 9989985102, డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి ఫోన్ 9248524789, కే.సుభాష్ చంద్ర ఫోన్ : 9866164844 టి.సురేందర్ ఫోన్ : 9848330225 నెంబర్లలో సంప్రదించి చరవాణి ద్వారా సలహాలను సూచనలను ఉచితంగా పొందవచ్చునని ఆయన తెలియజేశారు.

## చేవెళ్ల పార్లమెంటును వ్యాపార కేంద్రంగా చేసుకున్న రంజిత్ రెడ్డి

- అడ్రస్‌లేని నిన్ను బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ సీటు ఇచ్చి గెలిపిస్తే పార్టీకి వెన్నుపోటా
- బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి చటారి దశరథ్



**చేవెళ్ల మార్చి 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ ను వ్యాపార కేంద్రంగా మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి చేసుకున్నాడని బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి చటారి దశరథ్ అన్నారు. ఆదివారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ. అడ్రస్ లేనోన్ని తీసుకొచ్చి చేవెళ్లలో పార్లమెంట్లో పార్టీ అవకాశం కల్పిస్తే కెసిఆర్ నిర్ణయాన్ని గౌరవించి పార్లమెంట్ లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు ఊరూరా తిరిగి నిన్ను గెలిపిస్తే చేవెళ్ల పార్లమెంట్ పరిధిని వ్యాపార కేంద్రంగా మలుచుకుని కేవలం రియల్ ఎస్టేట్ బ్రోకర్లను దగ్గర పెట్టుకుని వందల ఎకరాలు పోగేసినవే తప్ప ఉన్న ఐదేళ్లలో పార్టీని నిర్మాణం చెయ్యకపోవడమే కాకుండా పార్టీని నాశనం చేశాడని రంజిత్ రెడ్డి పై మండిపడ్డారు. నిఖార్సైన ఉద్యమకారులకు గులాబీ శ్రేణులకు రంజిత్ రెడ్డి చేసింది ఏమి లేకపోగా దూరం చేశావ్. రాజకీయాల్లో ఏ నాయకుడైన ప్రజాసేవ చేస్తూ కార్యకర్తలను అనుచరులను సంపాదించుకుంటారు కానీ బహుశా వ్యాపారస్తునివి కనుకనేమో పి ఆర్ ఓ రూపంలో మండలాలవారీగా కంపెనీ మాదిరి ఉద్యోగస్తులను పెట్టుకుని మరో వ్యాపార సామ్రాజ్యంగా సాగిన నీ ప్రాతినిధ్యం చెబుతుంది నువు ఏపాటి నాయకునివో అని. నీకు అవకాశమిచ్చిన పార్టీ పోని, నీతో తిరిగిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పోనీ గానీ నీకు మాత్రం పదవి కావాలి వ్యాపారాలు బాగా నడవాలి అంతేనా? పదవులు లేకుండా ఉండలేవా అని ప్రశ్నించారు. నీలాంటి వ్యాపారవేత్తల వాళ్లనే రాజకీయాల్లో విలువలు కరువై చట్టాల అమలులో అన్యాయాలు జరుగుతున్నాయి అన్నారు.

## ప్రతాప్ రెడ్డి"కి కార్పోరేషన్ పదవి పక్కా..!

- సీఎం రేవంత్ రెడ్డి భరోసా..



**కొత్తూరు మార్చి 17 (ప్రజా జ్యోతి)** షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చౌలపల్లి ప్రతాప్ రెడ్డికి కార్పొరేషన్ పదవి ఖాయంగా కనిపిస్తోంది. నిన్న ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్ పదవులలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పేరు లేకపోవడంతో ఆయన అభిమానులు పలువురు అసంతృప్తికీ గురయ్యారు. తాజాగా ఈ వ్యవహారంపై మీడియాలో కథనాలు రావడంతో ఇది ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లినట్టు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి కార్పొరేషన్ పదవి పక్కాగా ఉందని, ఇందులో ఎలాంటి శషభిషలు అవసరం లేదన్న సంకేతాలు అందినట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి వేం నరేందర్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రి దృష్టికి ప్రతాప్ రెడ్డి వ్యవహారాన్ని తీసుకు వెళ్లినట్టు భోగట్టా. ఈ అంశంపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల అనంతరం కీలకమైన మరిన్ని కార్పొరేషన్ పదవులను భర్తీ చేయబోతున్నట్లు సమాచారం. అయితే సుధీర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరుల పేరు కూడా ఇందులో ఖరారు అయినట్టు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనాప్పటికీ అధిష్టానం దృష్టిలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పేరు ప్రస్తావనకు రావడం విశేషం.

## ఆద్యంతం అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- చదువుకున్న పాఠశాలకు మేలు చేయాలన్న సంకల్పం
- పాఠశాల వంట పాత్రలకు పూర్వ విద్యార్థుల సహకారం



**యాచారం, మార్చి 17 (ప్రజాజ్యోతి):** పదవ తరగతి పూర్తయ్యాక వేరువేరు రంగాల్లో స్థిరపడి కొనసాగుతున్న వారంతా అదే పాఠశాలలో 11 ఏళ్ల అనంతరం అదే పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేదికపై కలుసుకున్నారు. చింతపట్ల జడ్పీ హైస్కూల్లో (2011 - 12) పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించగా వారి చిన్ననాటి తీపి జ్ఞాపకాలతో ఆద్యంతం అలరించింది. ఒకే చోట కలుసుకున్న వారంతా అవధులు లేని ఆనందంతో గడపగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ మాట్లాడుతూ నాటి విద్యార్థులను నేడు ఈ స్థితిలో చూడడం సంతోషంగా ఉందన్నారు. ఎంచుకున్న ఆయా రంగాల్లో భవిష్యత్తులో మరింత ఉన్నతిని సాధించాలని కోరారు. ఆపద సమయంలో అండగా ఉంటూ ఒకరికి ఒకరు ఉపకారం అందించేలా ఉండాలన్నారు. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా మేలు చేయాలన్న సదుద్దేశంతో వంట పాత్రల కోసం రూ. 5 వేలు పాఠశాల పీఈటి ఎండి సాబేర్ కు అందజేశారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల్ని సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు యాదగిరిరెడ్డి, వెంకటేశం, మల్లేశం, మహమ్మద్ సాబేర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి



**రాజన్న సిరిసిల్ల, మార్చి 17, (ప్రజాజ్యోతి):** లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి కోరారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసీ హాల్ లో ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. కలెక్టర్, ఎన్నికల అధికారి మాట్లాడారు. కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలంటే ఎవరూ ఆందోళన చెందవద్దని, ఏప్రిల్ 15 వ తేదీ వరకు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిన పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. తుది ఓటరు జాబితాలో ఎవరిదైనా ఓటు హక్కు లేకపోతే సంబంధిత బూత్ లెవెల్ ఎలక్టోరోల్ ఏజెంట్ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. సి- విజిల్, 1950 నెంబర్, ఎన్జీఎస్పీకి వచ్చే ఫిర్యాదులకు సత్వర స్పందన అందిస్తామన్నారు. ఎవరైనా ఓటర్లను ప్రభావితం చేసేవిధంగా, ప్రలోభపెట్టే విధంగా చేస్తే సీ విజిల్ అప్లికేషన్ లో కంప్లైంట్ ఇవ్వచ్చని, 100 నిమిషాల్లో కంప్లైంట్ ను పరిశీలించి, వెరిఫై చేసి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియాలో ప్రకటనలు ఇచ్చే విషయంలో జిల్లా సమీకృత కార్యాలయంలో డిపిఆర్ఓ నేతృతంలో ఏర్పాటైన ఎం సి ఎం సి కి సమాచార ఇవ్వాలని, దాని అనుమతితో పబ్లిష్ చేయించుకోవాలని సూచించారు. కరపత్రాలు, పోస్టర్లపై కచ్చితంగా ముద్రించిన వారి పేరు, ఫోన్ నెంబర్ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**సోషల్ మీడియా విషయంలో జాగ్రత్తగా ఉండాలి ఎస్పీ అఖిల్ మహాజన్**

అనంతరం అఖిల్ మహాజన్ మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు, చిత్రాలు షేర్ చేయవద్దని కోరారు. అనవసర మెసేజ్లు పెట్టి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు. యువత కేసులపాలై జీవితాలు నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. కేసులు అయితే వారి భవిష్యత్తు కూడా ఎంతో ఇబ్బంది అవుతుందని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రాజేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిది

- షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, మార్చి 17 (ప్రజాజ్యోతి):** సీఎం సహాయ నిధి అనేది నిరుపేదలకు దేవుడు ఇచ్చిన వరం లాంటిదని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన తోట అనిత కృష్ణయ్య హైదరాబాద్ లోని పంజాగుట్టలోని నిజం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ లో అనారోగ్య చికిత్స పొందుతున్నారు. చికిత్స నిమిత్తం 1,50,000 రూపాయలు ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, దేపల్లె కుమార్ గౌడ్, హనుమంత్, రవీందర్, ఆకుల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని కార్పొరేషన్లకు
# ఛైర్మన్ల నియామకం

మొదటిపేజీ తరువాయి..

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మరింత ఉత్సాహంగా పని చేసేందుకు పదవుల భర్తీ దోహదపడుతుందని పార్టీ భావిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కొందరు నేతలు టిక్కెట్లు ఆశిస్తున్నారు. దీంతో.. టిక్కెట్లు ఇవ్వలేని వారికి కార్పొరేషన్ చైర్మన్ పదవులతో సర్దుబాటు చేశారు.
కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కిన వారు వీరే..

1. నూతి శ్రీకాంత్ (బీసీ ఆర్థిక సంస్థ)
2. శివసేన రెడ్డి (తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ)
3. గుర్నాథ రెడ్డి (పోలీస్ గృహ నిర్మాణ సంస్థ)
4. పటేల్ రమేష్ రెడ్డి (పర్యాటక అభివృద్ధి సంస్థ)
5. రాయల నాగేశ్వరరావు (వేర్‌హౌస్ కంపెనీ)
6. నెరెల్ శారద (మహిళా కమిషన్)
7.ఎన్. ప్రీతమ్ (%ూజ% కార్పొరేషన్)
8. బెల్లయ్య నాయక్ (గిరిజన సహకార సంఘం)
9. రియాజ్ (లైబ్రరీ పరిషత్)
10. మెట్టు సాయికుమార్ (ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్)11. జగదీశ్వరరావు (నీటిపారుదల అభివృద్ధి)
12. జంగా రాఘవరెడ్డి (ఆయిల్ ఫెడ్)
13. అనిల్ (మైనింగ్ కార్పొరేషన్)
14. జ్ఞానేశ్వర్ (విజయ డెయిరీ)
15. ఎం.విజయబాబు (స్టేట్ కోఆపరేటివ్ హౌసింగ్ అసోసియేషన్)
16. బండ్రు శోభారాణి (మహిళా సహకార అభివృద్ధి సంస్థ)
17. నిర్మల (ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్)
18.ఎం. మోహన్ రెడ్డి (రాష్ట్ర సహకార సంఘం)
19. ఎస్. అన్వేష్ రెడ్డి (విత్తనాభివృద్ధి సంస్థ)
20. కాసుల బాలరాజు (ఆగ్రోస్ కంపెనీ)21. జనక్ ప్రసాద్ (కనీస వేతనాల సలహా మండలి)
22. ఎం. వీరయ్య (వికలాంగుల సంస్థ)
23. మల్ రెడ్డి రామ్ రెడ్డి (రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్)
24.పి. వీరయ్య (అటవీ అభివృద్ధి సంస్థ)
25. చల్లా నరసింహా రెడ్డి (అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్)
26.ఎన్. సత్యనారాయణ (హస్తకళల సంస్థ)
27. %వీూ%. జబ్బార్ (మైనారిటీ ఆర్థిక సంస్థ)
28. కాల్వ సుజాత (వైశ్య సంస్థ)
29. కె. నాగు (గిరిజన సహకార మరియు ఆర్థిక అభివృద్ధి సంస్థ)
30.ఎ. ప్రకాష్ రెడ్డి (స్టేట్ ట్రేడింగ్ ప్రమోషన్ కార్పొరేషన్)
31. జైపాల్ (అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ)
32.ఎన్. గిరిధర్ రెడ్డి (ఫిల్మ్ డెవలప్‌మెంట్ కంపెనీ)
33. %వీూ%. ఫహీమ్ (తెలంగాణ ఫుడ్స్)
34. మన్నె సతీష్ (స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్)
35.పి. అలేఖ్య (సంగీత నాటక అకాడమీ)
36.కె. నరేందర్ రెడ్డి (శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ)
37. వెంకట్రామ్ రెడ్డి (కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ)

# ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు..

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న కొంపల్లి, అల్వాల్ ఫ్లై ఓవర్ కోసం 175 ఎకరాల రక్షణ రంగ భూమిని కేటాయించారు అని చెప్పిన సీఎం.. మళ్లీ మోదీ ఎంది అనిమాట్లడుతున్నారు. కేసీఆర్ కూడా అలానే మాట్లాడారు. ఆయనకు పట్టిన గతే మీకు పడుతుందని మండిపడ్డారు. నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకో.. అధికారం ఉందని ఏది పడితే అది మాట్లాడితే సహించడానికి ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. కేసీఆర్ ఫోన్ టాపింగ్ చేస్తున్నారని విమర్శించిన వీరు.. కూడా ఫోన్ టాపింగ్ చేస్తున్నట్టు తెలుస్తోందన్నారు. అప్రజాస్వామికం వ్యవహరిస్తే ఖబర్ధార్ అన్నారు.పిల్లి కళ్ళు మూసుకొని పాలుతాగినట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి ఫండ్స్ పంపించడానికి ఇక్కడ ఉన్న వ్యాపారస్తుల ఎంత వేదిస్తున్నది.. ఎంత బ్లాక్ మెయిల్ చేస్తున్నది రికార్డ్ అవుతుందని క్లారిటీ ఇచ్చారు. ఒక్క రాష్ట్రంలో ఉండి నేనే అన్నీ అనుకుంటున్నావు.. నిన్ను వీక్షించే వారు కూడా ఉన్నారని మర్చిపోకు రేవంత్ అన్నారు. మల్కాజిగిరిలో ఎవరు వచ్చిన ఎన్ని డబ్బులు ఖర్చుపెట్టిన గెలిచేది బీజేపీనే.. అని ప్రజల ఆశీర్వాదం తమకే ఉంటుందని అన్నారు. మోడీ ఏనాడు అలవికాని హామీలు ఇవ్వలేదన్నారు. దేశచరిత్రలో ఎక్కడా లేనన్ని హామీలు ఇక్కడ కాంగ్రెస్ ఇచ్చిందని తెలిపారు. మా పాలన నచ్చితే 370 సీట్లు ఇవ్వాలని, %చీణూ% కి చార్ సౌ పార్ అందించాలని మోడీ కోరుతున్నారని అన్నారు. ఎంత మెజారిటీ వచ్చినా తోడుగా వచ్చిన పార్టీలను మాత్రం వదిలిపెట్టడం లేదు.. కొంతమంది ఒడ్డు ఎక్కాక బోడ మల్లన్న అని వదిలివేస్తారు కానీ కష్టకాలంలో అండగా ఉన్న వారిని వదిలిపెట్టలేదన్నారు.

# గుండెపోటు పెరుగుతోంది

మొదటిపేజీ తరువాయి..

ఉదయమే వస్తుందని చెబుతున్నారు. దీనివెనకాల ఉన్న అసలు కారణం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. శారీరక శ్రమ లేకపోవడం, వ్యాయామం చేయకపోవడం వల్ల భారతీయుల్లో ఎక్కువ మంది గుండెపోటు సమస్య బారిన పడుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ సమయంలో గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఇప్పటికే పలు అధ్యయనాల్లో వెల్లడయ్యాయి. ఇంతకీ ఈ సమయంలో గుండెపోటు రావడానికి ప్రధాన కారణం కార్టిసాల్ అనే హార్మోన్. మనం ఉదయం నిద్రలేవగానే శరీరంలో కార్టిసాల్ అనే హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఈ హార్మోన్ రక్తపోటును పెంచుతుంది, ఇది గుండెపై మరింత ఒత్తిడిని పెంచుతుంది. అంతేకాకుండా మన రక్తంలో ఉదయం గడ్డకట్టే పదార్థాలు ఎక్కువగా ఉంటాయి, ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఉదయం శరీరం సిర్కాడియన్ రిథమ్ కూడా గుండెపోటు ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ సమయంలో, రక్తపోటు సహజంగా పెరుగుతుంది అలాగే రక్త నాళాలు మరింత సంకోచిస్తాయి. ఇది గుండెకు రక్త ప్రవాహాన్ని ప్రభావితం చేస్తుంది. దీంతో పాటు ఫైబ్రినోజెన్ అనే ప్రోటీన్ రక్త స్థాయిలు కూడా ఉదయం ఎక్కువగా ఉంటాయి, ఇది రక్తం చిక్కగా మారేందుకు కారణమవుతాయి. వీటన్నింటి కారణం వల్లే ఉదయం గుండె పోటు వచ్చే అవకాశాలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.



## చెప్పేవి శ్రీరంగ నీతులు..
# చేసేవి చెండాలమైన పనులు

మొదటిపేజీ తరువాయి..

మారిన ఎమ్మెల్యేల ఇంటి ఎదుట చావు డప్పు కొట్టిన రేవంత్.. ఇపుడు ఇలా చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు.ముఖ్యమంత్రి హోదాలో సీఎం రేవంత్ రెడ్డి చిల్లర పనులు చేస్తున్నారని దాసోజు శ్రవణ్ విమర్శలు చేశారు. పార్టీ మారిన వారికి రాజ్యాంగ బద్ధంగానే చావుదెబ్బ తీస్తాం.. డిస్ క్వాలిఫికేషన్ పిటిషన్ వేస్తామన్నారు. గతంలో దానం నాగేందర్ ను బీడీలు అమ్ముకునే వ్యక్తి అన్నారు.. ఈరోజు గాంధీభవన్ లో నాగేందర్ తో బీడీలు అమ్మిస్తావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.? దానం.. గతంలో కాంగ్రెస్ ను వదిలినప్పుడు బీసీలకు కాంగ్రెస్ లో ప్రాధాన్యం లేదు అన్నారు.. మళ్ళీ ఏ ముఖంతో మళ్ళీ కాంగ్రెస్ చెంతకు చేరావని అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 119 సీట్లలో 60 సీట్లు బీసీలకు ఇచ్చారని కాంగ్రెస్ లో చేరారా దానం అని ప్రశ్నించారు?. పార్టీ మారిన అందరినీ రాళ్లతో కొడుతావా రేవంత్ రెడ్డి..? పార్టీ ఫిరాయింపులు కాదు.. ప్రజల నమ్మకం నిలుపుకో రేవంత్ రెడ్డి అని సూచించారు.



# కొడుకు రాజకీయ ఎదుగుదలే లక్ష్యం

## అమిత్ ప్రత్యక్ష రాజకీయాల కోసం గుత్తా ఎత్తులు

నల్గొండ జిల్లాలో సీనియర్ బిఆర్ఎస్ నేత,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మరోమారు వార్తల్లో నిలిచారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న ఆయన రాష్ట్ర రాజకీయాల్లో తన కుమారుడు అమిత్ ఎదుగుదలను చూసి ఆనందించాలని భావిస్తున్నారు. అందుకోసం ఎంపిగా నిలబెట్టే క్రమంలో రాజకీయ ఎత్తులు వేస్తున్నారు. ఇంతకాలం ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న గుత్తా ..ఇప్పుడు సైలెంట్‌గా ఉన్నారు. మండలి ఛైర్మన్ అన్నది అత్యున్నతపదవే అయినా రాజకీయంగా పెద్దగా ముందుకు సాగే ఛాన్స్ ఉండదు. మండలి చైర్మన్ కావడంతో జిల్లాలో రాజకీయంగా చక్రం తిప్పే స్థానం ఉండదు. దీనికితోడు గుత్తా సుఖేందర్ రెడ్డికి సొంత జిల్లాలోనే కొందరు పొగ పెడుతున్నారని ప్రచారం ఉంది.మండలి చైర్మన్‌గా రెండోసారి అవకాశం ఇచ్చినా...తన కొడుకును ఎంపిగా చూడాలన్న కోరికతో ఉన్నారు. ఈ క్రమంలో ఆయన తనయుడు ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో భేటీ అయ్యారు. భువనగరి ఎంపి స్థానం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గుత్తా సుఖేందర్ రెడ్డి వివాద రహితుడిగా మృదు స్వభావి గా పేరుంది. వార్డు సభ్యుడిగా రాజకీయ అరంగ్రేటం చేసిన గుత్తా టీడీపీ నుంచి 1999లో నల్గొండ ఎంపీగా గెలిచి పార్లమెంట్లో అడుగు పెట్టారు. రాజకీయ సమీకరణాల్లో భాగంగా 2009లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో నల్గొండ ఎంపీగా రెండోసారి విజయం సాధించారు.

తిరిగి 2014లో వరుసగా మూడోసారి కాంగ్రెస్ ఎంపీగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. మారిన రాజకీయ సమీకరణాలతో తన అనుచరులతో కలిసి గుత్తా సుఖేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర స్థాయిలో సీఎం కేసీఆర్ ఏర్పాటుచేసిన రైతు సమన్వయ సమితి తొలి చైర్మన్ గా వ్యవహరించాడు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా నామినేట్ అయిన గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన మండలి రెండో ఛైర్మెన్ గా 21 నెలలపాటు వ్యవహరించారు. ఆ పదవి నుంచి గుత్తా దిగిపోయిన నాటి నుంచి ఖాళీగానే ఉంది. తిరిగి రెండోసారి 2021 నవంబర్ లో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నిక య్యారు. అయితే కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నప్పటి నుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాబినెట్ లో బెర్త్ ఆశించారు. ఎప్పుడూ ప్రజాక్షేత్రంలో ఉండేందుకు ఇష్టపడే సుఖేందర్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీలో చేరిన తొలినాళ్లలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా ప్రభుత్వం నియమించింది. ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాక 2019 సెప్టెంబర్ 11 నుంచి గతేడాది జూన్ 3వరకు మండలి చైర్మన్ గా పనిచేశారు. మరో మారు చైర్మన్ పదవి దక్కడంతో ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారనే భావించాలి. అయితే గతంలో గుత్తా శాసనమండలి చైర్మన్ అయినప్పటికీ ప్రజలతో, పార్టీ కేడర్ తో సత్సంబందాలు కొనసాగించారు. నాగార్జునసాగర్ ఉపఎన్నిక, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గుత్తా తెరవెనక పాత్ర పోషించారు. మండలి చైర్మన్ పదవిలో గుత్తా ఎన్నాళ్లు కొనసాగుతారనే విషయం పక్కన పెడితే భవిష్యత్తులో తన కుమారుడి రాజకీయ ఎదుగుదల కోసం ఆయన తాపత్రయ పడుతున్నారు. కొడుకును ఎంపిగా చేస్తే ఇక తనకు తిరుగుండదని భావిస్తున్నారు. కాంగ్రెస్‌లో టిక్కెట్ లభిస్తే గుత్తా కూడా ప్లేట్ ఫిరాయిస్తారని ప్రచారం ఉంది. అయితే అమిత్‌కు కాంగ్రెస్ టిక్కెట్ ఇస్తుందా అన్నది చూడాలి.

# సేవాభావమే లక్ష్యం కావాలి

(ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,మార్చి17 ప్రతి రోజూ తనకు సంబంధం లేని మనిషి క్షేమం కోరి హృదయపూర్వక ప్రార్థన చేసే వ్యక్తికి అదే ఆరోగ్యం, ఆనందం! వాటి కోసం అతడు ఎక్కడికీ వెళ్లనక్కరలేదు. అలా ప్రార్థన చేస్తున్నప్పుడే, శరీరంలో మార్పులు కలుగుతాయి. మనసులో చక్కటి భావ ప్రకంపనలు ఏర్పడి, ధ్యానంగా మారి, రోగాల్ని దూరం చేస్తాయి. ఇది యోగుల బోధ. సర్వుల హితం కోరడంలో ప్రేమ ఇమిడి ఉంటుంది. ఎవరి కోసం వారే ఉంటే, ఆ జీవితం నిష్ఫలం. దానికి ప్రాముఖ్యం, అర్థం ఉండవు. మనిషి జీవితం ఏ క్షణం నుంచి ఇంకొకరి కోసం సాగుతుందో, ఆ క్షణం నుంచే సేవాభావం వెలుగొందుతుంది. సేవ కేవలం హృదయానికి సంబంధించినదై ఉండాలి. దాన్ని ఆలోచనలు, మాటలు అనుసరించాలి. ఆలోచనను హృదయం ఎప్పుడూ మంచి దారిలోనే నడిపిస్తుంది. హృదయం ఒక దిక్సూచి. ప్రేమకు అది కేంద్రస్థానం. సేవ, ప్రేమల్ని మనిషి కళలుగా నేర్చుకోవాలి. అదే సమగ్ర జీవిత కళ. అహంకారాన్ని విడనాడాలి. ఉపనిషత్తులకు ప్రాధాన్యాల పట్టిక ఉంది. అందులో అన్నింటికన్నా ముందు ఉండేది మానవత్వమే.సకల జీవరాశులూ చల్లగా ఉండాలన్న భావన పెరిగేకొద్దీ, మనిషి అసలైన ఆనందానికి అర్థం తెలుసుకుంటాడు. అటువంటి నామస్మరణ ఉన్న చోట, మంచి వెల్లివిరు-స్తుంది. అప్పుడే రుషులు సంతోషిస్తారని, దేవతలు దీవిస్తారని ఉపనిషత్ వాక్యం!